6_6.qxd 2/15/2026 12:04 AM Page 1



# దోర్నాల పూర్వపు విద్యార్థుల సేవా భావం

## - శ్రీశైలం వెళ్లే భక్తులకు దోర్నాలలో మజ్జిగ, మంచినీరు పంపిణీ



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

మహా పుణ్యక్షేత్రమైన శ్రీశైలంనకు శివరాత్రి పండుగకు భారీగా తరలి వెళ్తున్న శివ స్వాములకు, భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు, చల్లని మంచినీటిని 14,15,16 తేదీలలో మూడు రోజుల పాటు ఏర్పాట్లు చేశారు. శనివారం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి పంపిణీ చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రయాణంలో అలసటకు గురవుతున్న భక్తులకు ఈ సేవ ఎంతో ఉపశమనంగా నిలిచింది. సమాజంలో సేవా స్ఫూర్తిని పెంపొందించుటకు ఇలాంటి కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయి. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు దేవతి, భగవన్నారాయణ, శ్రీమతి అబ్బరాజు, తోమ్మంద్రు ప్రసాదు(దోర్నాల), రావిక్రింది నరసింహారావు(దోర్నాల), రావిక్రింది కృష్ణ(పొదిలి), చీదెళ్ళ భాస్కరరావు(గుంటూరు),నాగల సత్యనారాయణ(దోర్నాల), పెరుమాళ్ళ రవిబాబు(దోర్నాల)ఎస్.వెంకటేశ్వరరావు(విజయవాడ),సంకా సతీష్‌బాబు(హైదరాబాద్),చల్లా వెంకటపతి(దోర్నాల),పెరుమాళ్ళ మురళీకృష్ణ(వైజాగ్),ఎండి యూసఫ్(వైజాగ్)లు ఆర్థిక సహాయ సహకారాలు అందించగా పలువురు స్థానిక ఆర్యవైశ్య నాయకులు, భక్తులకు సేవలు అందించారు.

## ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్టు భక్తులకు ఆరోగ్య భద్రత కల్పించడం ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం

### - మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు





**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

మహాశివరాత్రి సందర్భంగా భారీగా తరలి వెళ్తున్న భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును దోర్నాల శ్రీశైలం రోడ్డు బోడే నాయక్ తండ వద్ద ఏర్పాటు చేశారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపును శనివారం మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ మహాశివరాత్రి పవిత్ర పండుగ వేళ ఇలాంటి సేవలు చేయడం అభినందనీయమన్నారు. భక్తులు వేలాది మంది భక్తులు శ్రీశైలం చేరుకుంటారని ప్రయాణంలో అలసట, బీపీ, షుగర్ వంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయని, ఇలాంటి సందర్భాలలో భక్తులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. క్యాంపులో అనుభవజ్ఞులైన వైద్యులు, సిబ్బంది సేవలందిస్తూ భక్తులకు ప్రాథమిక పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. మరింత మంది ఇటువంటి కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో కొనసాగించాలని కోరారు. భక్తుల సేవే పరమార్థమని, వారికి ఆరోగ్యపరంగా ఇబ్బందులు కలగకుండా తమ వంతు సహకారం అందిస్తున్నామని ఏలూరి లక్ష్మీదేవి ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు, బీజేపీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి ఏలూరి రామచంద్రారెడినడ, శ్రీరంగ మల్టీపర్పస్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కాశిరావు, టీడీపీ దోర్నాలమండల కన్వీనర్ షేక్ మాబు, బీజేపీ జిల్లా నాయకులు తంగిరాల అశోక్‌రెడ్డి బట్టు విద్యాసంస్థల అధినేత బట్టు రమణారెడ్డి, పలువురు బీజేపీ నాయకులు ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## కాకతీయ కమ్మ వారి సేవా సమితి ఆధ్వర్యంలో దోర్నాలలో భక్తులకు ఉచిత అన్నదానం



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని కాకతీయ కమ్మవారి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీశైలం మహా క్షేత్రానికి వెళ్తున్న భక్తులకు శనివారం దోర్నాలలో ఉచిత అన్నదాన కార్యక్రమం, ప్రారంభోత్సవం చేశారు. శ్రీశైలానికి పాదయాత్రగా, వాహనాలలో శివ స్వాములు, సాధారణ భక్తులకు భోజనం, పప్పు, కూరలు, పెరుగు, తాగునీరు వంటివి అందజేశారు. భారీగా తరలివచ్చిన భక్తులు సమితి సభ్యుల సేవా భావాన్ని ప్రశంసించారు. అలసటగా ప్రయాణించిన ప్రయాణికులకు కాలినడకన వచ్చిన భక్తులకు అన్నదానం ద్వారా ఉపశమనం కలగాలన్న ఉద్దేశంతో అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మార్కెట్ యార్డు చైర్మన్ చేకూరి సుబ్బారావు, కాకతీయ కమ్మ వారి సేవా సమితి నాయకులు టీడీపీ లీగల్ సెల్ న్యాయవాది వల్లభనేని కాశయ్య చౌదరి, టీడీపీ మండల కన్వీనర్ మాబు, టీడీపీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దొడ్డ శేషాద్రి, బత్తినేని వెంకటరమణయ్య, శేషయ్య, కాకాతీయ కమ్మవారి సేవా సమితి నాయకులు పాల్గొన్నారు.

# మాలకొండ ఆదాయం రూ.7,39,386



**వలేటివారిపాలెం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి రూ.7,39,386లు ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు. అష్టోత్తర రూ.10,300, కుంకుమార్చన రూ.22,560, తలనీలాలు రూ.25675, వాహన పూజలు రూ.2620,ప్రత్యేక దర్శనం రూ.2,40,500, స్థల పురాణం రూ.600, రూమ్ అద్దెలు రూ.29650, కవర్లు రూ.8900, లడ్డు ప్రసాదం రూ.2,08,160,అన్నదానం రూ.1,89,921,విరాళాలు రూ.500మొత్తం కలిపి రూ.7,39,386 లక్షలు ఆదాయం వచ్చిందని ఆయన తెలియజేశారు.

## యర్రగొండపాలెంలో ఖబరస్తాన్‌కు రహదారి కోసం ముస్లీమత పెద్దల విన్నపం

**పెద్దదోర్నాల,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో యర్రగొండపాలెం పట్టణంలోని జామియా మజీద్ వద్ద ఉన్న ఈద్గా ఆవరణలోని ముస్లిం ఖబరస్తాన్‌కు రహదారి సౌకర్యం లేక పోవడంతో గత ప్రభుత్వాలలో ఇక్కడి ముస్లింలు రహదారి నిర్మించాలని పలుమార్లు కోరుతూ వస్తున్నారు. అదే విధంగా ఆనాటి ప్రభుత్వంలో అప్పటి మంత్రికి విన్నవించుకున్న పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఇటీవల కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరుగుతున్న ప్రజాదర్బార్‌లో ఖబరస్తాన్‌కు రహదారి నిర్మించాలని కోరుతూ స్థానిక పార్టీ నాయకులు ముస్లిం సామాజిక వర్గ ప్రజల తరుపున మత పెద్దలతో కలిసి యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు ఎరిక్షన్‌బాబుకు వినతిపత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముస్లిం నాయకులు షేక్ ఇస్మాయిల్, ముస్లిం మత పెద్దలు, మౌలానా హిదాహితుల్లా, మౌలానా మహమ్మద్ హుస్సేన్, మౌలానా జుబేర్, సత్తార్, ముస్లిం సంఘ నేతలు పాల్గొన్నారు.

## లింగసముద్రం గ్రామ ప్రజలందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు



**లింగసముద్రం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

లింగసముద్రం గ్రామ ప్రజలందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు బింకం నాగేంద్ర.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయకారుడైన ఆ పరమశివుడిని ఆరాధించే అత్యంత పవిత్రమైన రోజు మహాశివరాత్రి. ఉపవాసాలు, జాగరణలు, ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రంతో మీ ఇంట ఆధ్యాత్మిక ప్రశాంతత జ్ఞాన జ్యోతిలా ప్రకాశించాలి.ఆ భోళాశంకరుడి ఆశీస్సులు మీ కుటుంబంపై అనునిత్యం ఉండాలని కోరుకుంటున్నానని,మీ కుటుంబమంతా కలిసి మెలిసి సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని లింగసముద్రం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు (రేషన్‌డీలర్) బింకం నాగేంద్ర ఆకాంక్షించారు.

## రాష్ట్ర ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్

### - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ రాష్ట్ర ప్రగతికి ఒక బ్లూప్రింట్ అని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కొనియాడారు. ఈ బడ్జెట్ కేవలం గణాంకాల పుస్తకం కాదని, కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే మార్పు అని ఆమె అభివర్ణించారు. ఒక ప్రకటనలో తెలియజేస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం దాదాపు రూ.3,32,205 కోట్లతో భారీ బడ్జెట్‌ను రూపొందించడం హర్షించదగ్గ విషయం. ముఖ్యంగా మూలధన వ్యయం కోసం రూ.53,915 కోట్లు కేటాయించడం రాష్ట్ర మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతోంది. ఈ బడ్జెట్ 20247 విజన్ డాక్యుమెంట్‌కు ఒక దిశానిర్దేశం అని, బలహీన వర్గాలు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమమే పరమావధిగా విద్య, వైద్యం పారిశ్రామిక రంగాలను బలోపేతం చేసే విధంగా ఉందని తెలిపారు.ఈ బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలియజేశారు.

# 17న జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓవి వీరారెడ్డి



**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఈ నెల 17వ తేదీన తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓవి వీరారెడ్డి కోరారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు శ్రీ బి.చెన్నారెడ్డి అధ్యక్షతన శనివారం ఉదయం జరిగిన పెద్దారవీడు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెద్దారవీడు మండల శాఖ కార్యవర్గ సమావేశానికి ఓవి వీరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పిఆర్‌సి కమిటీని నియమించాలని ఉద్యోగుల ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ డీఏలను మంజూరు చేయాలని,ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న రాష్ట్ర సంఘం తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా కోశాధికారి బి. శ్రీరాములు మాట్లాడుతూ కోవిడ్ అనంతరం పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అలాగే ఉపాధ్యాయుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని, ప్రభుత్వ బడిని కాపాడుకోవాలంటే ఉపాధ్యాయులందరూ గ్రామస్తులతో కలిసి విద్యార్థుల నమోదు పెంచాలని కోరారు. లేకపోతే బడులు మూతపడతాయని తెలియజేశారు.జిల్లా కార్యదర్శి పాపయ్య మాట్లాడుతూ యూటీఎఫ్ చేపట్టిన ఎన్విరాన్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని అన్ని గ్రామాలలో జయప్రదం చేయాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కన్వీనర్ పి. ప్రభాకర్ మాట్లాడుతూ పెద్దారవీడు మండలంలో పిఎఫ్ ఎపిజిఎల్ఐ ఎలాంటి సమస్యలు లేవని, అలాంటి సమస్యలు ఎవరికైనా ఉంటే లిఖితపూర్వకంగా రాసిస్తే వెంటనే ఆ సమస్యల పరిష్కారానికి మండల శాఖ కృషి చేస్తుందన్నారు. మరో జిల్లా కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంఘ నిర్మాణం పటిష్టంగా ఉండాలని బాధ్యతలను పంచుకొని సంఘాన్ని అభివృద్ధి చేయాలని జిల్లా ఏర్పాటు వలన పోటీ తత్వం ఎక్కువగా ఉంటుందని ఉపాధ్యాయుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని కోరారు. మండలశాఖ ప్రధాన కార్యదర్శి ఆర్.పి.బి. శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో తమకు వచ్చిన సమస్యలన్నీ ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నామని తమ నివేదికలో తెలియజేశారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యల కోసం పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా ప్రతి ఒక్కరూ పోస్ట్ కార్డులను ముఖ్యమంత్రికి చేరవేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి శ్రీనివాసులు, ఎస్. రజనీకాంత్ రావు, ఎన్.వి. శ్రీనివాస్ అయ్యా, ఏ. శేషరెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు వెంకట్రావు,టి సుబ్బారావు, రవికుమార్, డిపి మస్తాన్, వి శ్రీనివాసులు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలో మరిచిపోలేని విషాద రోజు

### - మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి



**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

దేశాన్ని కదిలించిన పుల్వామా దాడి జరిగిన రోజు2019 ఫిబ్రవరి 14 దేశ చరిత్రలో మరిచిపోలేని విషాద రోజు అని మాజీ ఎమ్మెల్యే, వైసిపి నెల్లూరు జిల్లా పార్లమెంటరీ పరిశీలకులు జంకె వెంకటరెడ్డి పేర్కొన్నారు. పుల్వామా అమర వీరులకు శనివారం ఆయన ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో సీఆర్పీఎఫ్ దళాల కాన్వాయ్‌పై జరిగిన ఆత్మాహుతి దాడిలో 40 మంది జవాన్లు వీరమరణం పొందారన్నారు. ఈ ఘటన అనంతరం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14ను బ్లాక్‌డేగా భావిస్తూ దేశవ్యాప్తంగా అమర వీరులకు ఘన నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రజలు కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించి సైనికుల త్యాగాన్ని స్మరించుకున్నారన్నారు. దేశ భద్రత కోసం వీరులు చేసిన త్యాగాలకు దేశం ఎప్పటికీ ఋణపడి ఉంటుందన్నారు.

## సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు దుర్గేష్‌ను ఆహ్వానించిన కంది రవిశంకర్





**నాగులుప్పలపాడు,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

పాకల బీచ్ ఫెస్టివల్‌కు వెళ్తూ మార్గ మధ్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్ ,రవిశంకర్ గ్రూప్ అధినేత, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ ఆహ్వానంమేరకు ఈరోజు ఒంగోలులోని రవి ప్రియమాల్‌లో జనసేన పార్టీ నాయకులను కార్యకర్తలను వీర మహిళలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక,సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు దుర్గేష్ కలవడం జరిగింది. ఈ సందర్భంగా దుర్గేష్ గారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నేను ఎక్కడికి వెళ్లిన నా కుటుంబ సభ్యులు అయినా జనసేన పార్టీ శ్రేణులను కలవటం నాకు సంతోషంగా ఉంటుంది,అలా మా నాయకుడైన జనసేన పార్టీ అధ్యక్షులు,ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ మాకు దిశా నిర్దేశం చేసారు

## కనిగిరిలో దుకాణం ఎప్పుడో బంద్ అయితేనే నీవు ఇక్కడికి వచ్చావు - కామినేని అశోక్



**వలేటివారిపాలెం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

బుర్రా మధుసూదన్‌యాదవ్‌కి రెండు నెలలకి ఒక సారి నియోజకవర్గంకి వచ్చి నేను ఒకడిని ఉన్నాను అని నిరూపించుకోవడం కోసం అసత్య ఆరోపణలు చేయడం మళ్ళీ బెంగుళూరు కి పారిపోవడం అలవాటుగా మారింది. మేము గుడ్డ కాల్చిమెహన వేస్తాం, మసి అంటకుండా నిరూపించుకోండి అన్న చందంగా వైసీపీ ఇన్‌చార్జి మాటలు ఉన్నాయి. ఇసుక, రేషన్ మాఫియా, గ్రావెల్ మాఫియా గురించి వైఎస్సార్‌సీపీ వారు మాట్లాడటం, పాకిస్థాన్ శాంతి ప్రవచనాలు మాట్లాడడం ఒకటే. రాష్ట్రంలో వైసీపీ వారు ఋషికొండతో సహా ఎన్ని కొండలకు బోడుగుండు కొట్టారో గుర్తు చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో చుండి గ్రామంలో కొండకి బోడిగుండు కొట్టించింది మా పార్టీ వారు కాదా, ప్రతి గ్రామంలో జగనన్న కాలనీకి విచనచలవిడిగా గ్రావెల్ అమూకుంది మీ కదా, రేషన్ మాఫియా గురించి అయితే ఇంకా సరేసారి, అభివృద్ధిని స్వాగతిస్తున్నాం అంటూనే ఎమ్మెల్యే మీద కడుపుమంట, మీ మాటలో బయటపెడుతున్నారు. ఈ రోజు ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. అంటే దానికి కారణం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కదా, 20 సంవత్సరాలు, వరుసగా మిమ్మల్ని, ప్రజలు గెలిపిస్తే, చెప్పుకోవడానికి 4 పనులు కూడా మీకు కనపడడం లేదు. కులాల మధ్య చిచ్చు పెట్టి గెలిచే మీ పార్టీ వారు ఈ సారి అది కుదరకపోయేసరికి ఎమ్మెల్యే మీద తప్పుడు ఆరోపణలకి తెరలేపారు అని ప్రజలందరికి తెలుసు. కందుకూరుకు మీరు ఎం చేయలేదు, కాబట్టే , ఏ నాడు లేనివిధంగా 18558 భారీ మెజార్టీ తో ఇంటూరి నాగేశ్వరరావు ని గెలిపించారు. రాబోయే ఎన్నికలలలో మీకు డిపోసిట్‌లు కూడా దొరకవు, కనిగిరిలో మీ దుకాణం బంద్ అయితేనే మీరు ఇక్కడికి వచ్చారు అనేది గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో 50 మంది పైనే కార్యకర్తలను పేరు పెట్టి పిలిచే ఇంటూరి నాగేశ్వరరావు దుకాణం బంద్ చేయడని వాళ్ల కానీ పని కానీ నువ్వు ముందు, నియోజకవర్గంలో దుకాణం తెరిచేందుకు కష్టపడు, ప్రతి సారి తప్పుడు ఆరోపణలు చేసిపోతాను అంటే కుదరదు, తగిన మూల్యం చెల్లించుకుంటారు. రాజీకయాలు హుందాగా చేయాలి అంతే కాని ఇచ్చిన స్క్రిప్ట్ చదివి పోతాను అంటే కుదరదు అని కందుకూరు నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కామినేని అశోక్ మాట్లాడారు.

## శ్రీ బ్రమరాంబ సమేత రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**వలేటివారిపాలెం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

వలేటివారిపాలెం మండల కేంద్రంలో నిత్యం పూజలు అందుకుంటున్న పురాతన శివాలయం శ్రీ బ్రమరాంబ సమేత రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానంలో 15వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా మహా అన్నదానం కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమం వలేటివారిపాలెం గ్రామ ప్రజలు, మండల ప్రజలు సహకారంతో జరుగును.

## లింగసముద్రం మండల ప్రజలందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు

### - అంగులూరి నరసింహారావు



**లింగసముద్రం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన మండల జనసేన పార్టీ అధనయక్షులు అంగులూరి నరసింహారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ 'బ్రహ్మ మురారి సురార్చిత లింగం నిర్మల భాషిత శోభిత లింగం జన్మజ దు:ఖ వినాశక లింగం తత్ ప్రణమామి సదా శివలింగం'మని లయకారుడైన ఆ పరమశివుడిని ఆరాధించే అత్యంత పవిత్రమైన రోజు మహాశివరాత్రి, ఉపవాసాలు, జాగరణలు, ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రంతో మీ ఇంట ఆధ్యాత్మిక ప్రశాంతత జ్ఞాన జ్యోతిలా ప్రకాశించాలి. ఆ భోళాశంకరుడి ఆశీస్సులు మీ కుటుంబంపై అనునిత్యం ఉండాలని కోరుకుంటున్నాని మీ కుటుంబమంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## అంగన్‌వాడీ కార్యకర్త నారాయణమ్మ మృతదేహానికి సానికొమ్ము తిరుపతిరెడ్డి నివాళి



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

మండల పరిధిలోని సీతారాంపురం(తురకపల్లి) గ్రామానికి చెందిన అంద్ర సాల్మన్ భార్య, అంగన్‌వాడీ కార్యకర్త తిరగాబత్తిన నారాయణమ్మ(45) గత నెలలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున విజయవాడ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. విషయం తెలిసిన వెంటనే టీడీపీ మండల అధనయక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి సీతారాంపురం గ్రామానికి చేరుకుని ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు చీకటి వెంకట సుబ్బయ్య, మండల రైతు సంఘం అధ్యక్షులు కందుల వెంకట సుబ్బారెడ్డి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ఇంద్రా కనకరాజు, నాయకులు తానిగుండాల తిరుపతిరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే జిలాని, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో నిరుద్యోగ భృతికి నిధులేవి

### - డీవైఎఫ్ఐ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య



**దర్శి ,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో యువతకు అన్యాయమే జరిగిందని డీవైఎఫ్ఐ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా ప్రతి నిరుద్యోగికి 3000 రూపాయలు నిరుద్యోగభృతి ప్రతి నెల కల్పిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చారని గెలిచి తీర అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికి నిరుద్యోగ భృతి హామీ అమలు కాలేదన్నారు. కనీసం బడ్జెట్ సమావేశాలలో అయినా నిరుద్యోగభృతికి నిధులు కేటాయిస్తారని అనుకుంటే కేటాయించకుండా యువతకు నిరాశ మిగిల్చారన్నారు. ఇప్పుడైనా ప్రభుత్వం బడ్జెట్లో నిరుద్యోగభృతికి నిధులు కేటాయించి హామీని అమలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైకనయ డివైఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

# పరమశివుని ఆశీస్సులు - ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు పిబ్రవరి 14,ప్రభాతవార్త**

పరమశివుని ఆశీస్సులతో అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావు ఆకాంక్షించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.శివరాత్రి రోజు పరమశివుడిని ఆరాధించే అత్యంత పవిత్రమైన రోజన్నారు. ఉపవాసాలు, జాగరణలు,ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రంతో ప్రతి ఇంటా ఆధ్యాత్మిక ప్రశాంతత జ్ఞాన జ్యోతిలా ప్రకాశించాలని ఎమ్మెల్యే కోరారు.

## ఆదివారం నియోజకవర్గంలో పర్యటించనున్న బుర్రా



**కందుకూరు పిబ్రవరి 14,ప్రభాతవార్త**

కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్/మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆదివారం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో పర్యటించనున్నారు.ఈ నేపద్యంలో ఆయా గ్రామాలలోని వైసీపీ శ్రేణులు నిర్ణీత గ్రామాలలో నిర్దేశించిన సమయానికి హాజరుకావాలని ఆయన సూచించారు. ఉదయం 9గ॥లకు వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి, 10గం॥ లింగసముద్రం మండలం మొగిలిచర్ల,10:30 గంటలకు లింగసముద్రం, 11:30 గంటలకు కందుకూరు, మధ్యాహ్నం12:30 గంటలకు ఉలవపాడు మండలం అలగాయపాలెం, మధ్యాహ్నం 1:00 గంటలకు ఉలవపాడు మండలం మన్నేటికోటకు విచ్చేయనున్నారు. కావున వైసీపీ మండల కన్వీనర్లు, జడ్పీటీసీలు ఎంపీపీలు,సర్పంచులు,వైస్‌ఎంపీపీలు,ఎంపీటీసీలు,వార్డు సభ్యులు,పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికి శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# శివనామస్మరణతోనే అష్టైశ్వర్యాలు

### - మాజీమంత్రి మహీధర్‌రెడ్డి



**కందుకూరు పిబ్రవరి 14,ప్రభాతవార్త**

శివనామస్మరణతోనే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని మాజీ మంత్రివర్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివుడు అజ్ఞానాంధకారాన్ని తొలగించి,మనసుకు శాంతి, జీవితానికి దశదిశలను నిర్దేశిస్తాడన్నారు.అటువంటి భోళాశంకరుని కరుణాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు మహీధర్‌రెడ్డి తెలిపారు.

## గుడ్లూరులో రోడ్డు ప్రమాదం - ఇరువురికి గాయాలు

**కందుకూరు ,పిబ్రవరి 14,ప్రభాతవార్త**

గుడ్లూరు మండలంలోని కొత్తపేట రోడ్డులో శనివారం ఎదురెదురుగా వస్తున్న రెండు మోటార్ సైకిళ్ళు ఢీకొన్నాయి.ఈ ఘటనలో స్వర్ణాజిపురంకు చెందిన పాలిసెర్ల సోని అవంతిక,అల్లి శ్రీనులు గాయపడ్డారు.క్షతగాత్రులను 108 వాహనంలో కందుకూరు ఏరియా వైద్యశాలలో చేర్చారు.మెరుగైన వైద్యచికిత్సనిమిత్తం సోనిఅవంతికను ఒంగోలు రిమ్స్‌వైద్యశాలలోనూ, శ్రీనును నెల్లూరు నారాయణ హాస్పిటల్‌లోనూ చేర్చారు.బాదితుల తరపున పాలిచర్ల చిట్టిబాబు పోలీసులకు పిర్యాదు చేశారు.ఈ మేరకు గుడ్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తలుపులు తయారీ - షాపులో చోరీ



**తాళ్లూరు,పిబ్రవరి 14,ప్రభాతవార్త**

మండలం తూర్పు గంగవరం గ్రామంలోని దర్శి రోడ్డులో ప్రగతి స్కూల్ సమీపంలో ఉమామహేశ్వర ప్లేవుడ్స్, తలుపులు తయారీ చేసే ఫ్యాక్టరీలో చోరి జరిగింది. దాదాపు రూ. 4 లక్షలు విలువైన 11 మోటర్లు , 20 బ్లేడ్లు చోరి చేసినట్లు యాజమాని ఆర్. శివనాగచారి తెలిపారు. మూడు రోజుల క్రితం వ్యక్తి గత పని మీద వేరే ఊరు వెళ్లారు. శనివారం ఉదయం ఫ్యాక్టరీ కి వెళ్ళగా చూడగా మోటర్లు, తలుపులు, దొంగతనం జరిగినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

## 23,24 తేదీలలో పదిమంది మెజీషియన్స్‌తో గొప్ప మ్యాజిక్ షో



**ఒంగోలు ,పిబ్రవరి 14,ప్రభాతవార్త**

ప్రముఖ ఇంద్రజాలికుడు పిసి సర్కార్ జయంతి సందర్భంగా నిర్వహించే ప్రపంచ ఇంద్రజాలకుల దినోత్సవం పురస్కరించుకుని బివి రామన్ మ్యాజిక్ స్కూల్ ఆధ్వర్యంలో ఈ నెల 23,24 తేదీలలో ఒంగోలులోని కాపు కళ్యాణ మండపంలో మ్యాజిక్ షో నిర్వహిస్తున్నట్లు ప్రముఖ మెజీషిన్ సంస్థ అధ్యక్షుడు మ్యాజిక్ స్టార్ బివి రామన్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10 గంటలకు మొదటి షో, మధ్యాహ్నం రెండు గంటలకు రెండవ షో స్కూలు పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాత్రి ఏడు గంటలకు పబ్లిక్ షో నిర్వహిస్తామని పాసులు ఉన్నవారికి మాత్రమే ప్రవేశమని తెలిపారు పాసులు కావలసినవారు 9542795373 సెల్ నెంబర్ ను సంప్రదించవలసిందిగా కోరారు. మ్యాజిక్ షోలో ప్రఖ్యాత మెజీషియన్లు 10 మంది పాల్గొని మ్యాజిక్ షో నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు శబరినాథ్ పి నాయర్ ఆవిష్కరించారు ఆవిష్కరణలో మెజీషియన్స్ బివి రామన్ క్రాంతి మంటిసోరి స్కూల్ ప్రిన్సిపాల్ నూరుద్దీన్ పాల్గొన్నారు

# అగ్నిప్రమాదంలో పూరి గుడిసె దగ్ధం

### - నగదు, మోటారు బైక్, టీవీ అగ్నికి ఆహుతి



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

పొదిలి పట్టణం పిచ్చిరెడ్డి తోటలోని గురజాల నరేష్‌కు చెందిన పూరి గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా శనివారం దగ్ధం అయింది. ఒక్క సారిగా మంటలు ఎగసి పడడంతో ఇంట్లో వారు బయటకు వచ్చే ఆర్పే ప్రయత్నం చేసిన మంటలు అదుపులోకి రాలేదు. త్వరలో గుడిసె తొలగించి రేకులు వేసుకుందామని రూ.20 వేలు నగదు తెచినచ పెట్టుకున్నానని, అవి కూడా అగ్నికి ఆహుతి అయ్యాయని, మోటార్ సైకిల్, టీవీ కూడా కాలిపోయాయని బాధితుడు వాపోయాడు. ఇంట్లో వంట సామానులు, బట్టలు అనినన మంటల్లో కావలిపోవడంతో కట్టుబట్టలతో మిగిలామన్నారు. ప్రభుత్వం తక్షణమే మిగిలామన్నారు. ప్రభుత్వం తక్షణమే ఆదుకొని తగిన నష్టపరిహారం చెల్లించాలని గురుజాల సురేష్ కుటుంబ సభ్యులు అభ్యర్థిస్తున్నారు.

## కాకతీయ కమ్మవారిసేవా సంఘం అన్నదానాన్ని ప్రారంభించిన డాక్టర్ మన్నే రవీంద్ర



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

శ్రీశైలం వెళ్లే భక్తుల కోసం కాకతీయ కమ్మవారి సేవా సంఘం పెద్దదోరానల శ్రీశైలం రోడ్డులో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ మన్నేరవీంద్ర ప్రారంభోత్సవం చేశారు.స్థానిక కమ్మ నాయకులు డాక్టర్ మన్నేను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మ వారి సేవా సమితి నాయకులు రామ్మోహన్‌రావు టీడీపీ లీగల్ సెల్ న్యాయవాది వల్లభనేని కాశయ్య తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు దొడ్డ శేషాద్రి, రవీంద్ర స్కూల్ అధినేత రమణయ్య, దొడ్డ రాజబాబు, బత్తినేని వెంకటేశ్వర్లు, కమ్మసేవా సమితి నాయకులు పాల్గొన్నారు.

## దామోదర సంజీవయ్య స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

### - బలహీనవర్గాల అభ్యున్నతికి అయన చేసిన కృషి అనిర్వచనీయం

### - జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు






**మార్కాపురం, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య స్ఫూర్తితో విద్యార్థులు పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో దామోదర సంజీవయ్య 105వ జయంతి వేడుకలను ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ చిన్నవయసులోనే తండ్రిని కోల్పోయి నప్పటికీ కష్టపడి చదివి దేశంలోనే తొలి దళిత ముఖ్య మంత్రి స్థాయికి ఎదిగిన ఘనత సంజీవయ్యదేనని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలఅభ్యున్నతికి ఆయనచేసిన కృషి అనిర్వచనీయమని అన్నారు. కాపులకు ప్రత్యేక రిజర్వేషన్ కోసం చేసిన ప్రయత్నాలు కూడా ఆయన సామాజిక దృష్టిని చాటుతాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుకునే బాధ్యత తల్లిదండ్రులపై కాకుండా విద్యార్థులపైనే ఉందని జేసీ స్పష్టం చేశారు. దళితుల పట్ల కొన్ని చోట్ల ఇప్పటికీ చిన్నచూపు ఉన్నప్పటికీ, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు, వసతులను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి కె రాహుల్, మార్కాపురం తహసీల్దార్ చిరంజీవి, పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, సచివాలయ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అవగాహనతో చదివితేనే ఉత్తమ ఫలితాలు

### - మార్కాపురంలో జనవిజ్ఞాన వేదిక అవగాహన సదస్సు




**మార్కాపురం, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీవిద్య కోచింగ్ సెంటర్ నందు "అవగాహనతో చదవండి - మంచి ఫలితాలు సాధించండి" అనే అంశంపై శనివారం అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోచింగ్ సెంటర్ డైరెక్టర్ సిహెచ్ శ్రీధర్ అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పాఠ్యాంశాలను లోతుగా అవగాహన చేసుకుని చదివితే ఉత్తమ ఫలితాలు సాధించగలరని తెలిపారు. జిల్లా అధ్యక్షులు యు వెంకట్రావు విద్యార్థులు తమ సందేహాలను ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకుంటూ అభ్యసనంలో ముందుండాలని సూచించారు. పట్టణ కార్యదర్శి గుండాల ముక్తేశ్వరరావు పరీక్షల సమయంలో ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సదస్సులో నాయకులు డి హసన్, మునగా వెంకట సురేష్తో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో ఏజెంటిక్ ఏఐపై 6 రోజుల వర్క్‌షాప్ ప్రారంభం



**మార్కాపురం, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**

మార్కాపురంలోని కృష్ణచైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (కిట్స్)లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ (ఏఐఎంఎల్) విభాగం ఆధ్వర్యంలో ఏజెంటిక్ ఏఐ అంశంపై 6రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ( ఏపిఎస్ ఎస్‌డిసి) ఎరియు ట్రైనింగ్ పార్టనర్ సిటిజెన్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య మాట్లాడుతూ నేటి సాంకేతిక మార్పులకు అనుగుణంగా విద్యార్థులు ఆధునిక టెక్నాలజీలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కేవలం థియరీకే పరిమితం కాకుండా, అంతర్జాతీయ స్థాయి టెక్నాలజీలపై ప్రాక్టికల్ నాలెడ్జ్ పొందితే విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బిటెక్ ఏఐఎంఎల్, సిఎస్ఈ ఏఐఎంఎల్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఈ వర్క్‌షాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఫిబ్రవరి 9వతేదీ నుండి 14వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9:30నుంచి సాయంత్రం 4:45వరకు నిష్ణాతులైన శిక్షకుల ద్వారా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ విద్యార్థుల క్రమశిక్షణే విజయానికి మూలమని పేర్కొంటూ, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) ద్వారా హాజరు నమోదు చేస్తున్నామని, 100 శాతం హాజరు ఉన్నవారికే సర్టిఫికేట్లు అందజేస్తామని తెలిపారు. ఏఐఎంఎల్ విభాగాధిపతి మాట్లాడుతూ భవిష్యత్తులో ఏజెంటిక్ ఏఐకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ వర్క్‌షాప్ నిర్వహించామని, విద్యార్థులు ల్యాప్‌టాప్‌లతో హ్యాండ్స్ ఆన్ సెషన్లలో పాల్గొని ప్రాక్టికల్ నైపుణ్యాలు సాధిస్తారని అన్నారు. ఏపి ఎస్ఎస్‌డిసి ఎస్‌పిఓసి మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

## శివరాత్రి ఉత్సవాలకు సుందరంగా ముస్తాబైన శ్రీ సిద్ధిభైరవేశ్వర ఆలయం





**రాచర్ల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

మండలంలోని రామాపురం గ్రామ సమీపంలో వెలసి ఉన్న శ్రీ సిద్ధి భైరవేశ్వర ఆలయం నేడు జరిగే శివరాత్రి ఉత్సవాలకు అత్యంత సుందరంగా ముస్తాబైంది. ఆలయ కమిటీ సభ్యులు ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణలతో అతి సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయముఖ ద్వారం నుండి ఆలయ ప్రాంగణం, గర్భగుడి అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. వంటశాల కళ్యాణ మండపం బండ పందాలు కోలాటం పార్టీ నాటక ప్రదర్శన నిర్వహించే ప్రాంతాలు, పరిసరాలన్నీ ఇప్పటికే శుభ్రం చేసి ఉంచారు. ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. బండ పందాలు ప్రారంభించేందుకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి హాజరవుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. బండ పందెం, కోలన్న పోటీల విజేతలకు దాతల సహకారంతో కమిటీ సభ్యులు, గ్రామపెద్దల చేతుల మీదుగా బహుమతులు అందివ్వడం జరుగుతుందని అన్నారు. శివరాత్రి ఉత్సవాల నిర్వహణలో భక్తులు ప్రజలు తమకు సహకరించాలని వారు కోరారు.

## అంగరంగ వైభవంగా శ్రీరంగనాయక స్వామివారి మాస కల్యాణం



**రాచర్ల ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

మండలంలోని జేపీ చెరువు అటవీ ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానంలో శ్రీ రంగనాయక స్వామి మాస కళ్యాణం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు అన్నవరం వెంకట రంగాచార్యులు, అన్నవరం లక్ష్మీ మాధవాచార్యులు స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. కళ్యాణ క్రతువులో భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. రెండో శనివారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకులు భక్తులు చేత పూజలు చేయించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. కళ్యాణం, ప్రత్యేక పూజల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో మల్లవరపు నాగయ్య ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయంలోని పలు సత్రాల్లో భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు సత్ర నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బందితోపాటు చైర్మన్ నరసింహులు, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగొండకు మొండి చేయి

### - రూ.410 కోట్లతో 2026 జూన్ లక్ష్యం ఎలా

### - రూ.2 వేల కోట్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

### - దగ్గుపాటి సోమయ్య డిమాండ్



**మార్కాపురం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

బడ్జెట్‌లో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు తగిన నిధులు కేటాయించలేదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. కేవలం రూ.410 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం అభ్యంతరకరమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2026జూన్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పరిహారం చెల్లించి, వరద సీజన్‌కు నీటిని విడుదల చేస్తామని పదేపదే ప్రకటిస్తోందని గుర్తుచేశారు. అయితే ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తికావాలంటే కనీసం రూ.2వేల కోట్ల నిధులు ఈ బడ్జెట్‌లో కేటాయించాల్సి ఉందన్నారు. 2019కు ముందు సంక్రాంతి పండుగల పేరుతో పనులు వాయిదా వేసిన ప్రభుత్వం, మళ్లీ అదే బాటలో నడుస్తోందని విమర్శించారు. తగిన నిధుల కేటాయింపు లేకపోతే ప్రభుత్వం మరోసారి ప్రకటించిన గడువునే వాయిదా వేయడం ఖాయమని, ఇది ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. ప్రభుత్వ హామీలు ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయేలా ఉన్నాయని పేర్కొంటూ, వెంటనే బడ్జెట్‌ను సవరించి రూ.2వేల కోట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.

## వెలుగు కార్యాలయంలో ఎస్‌హెచ్‌జి జీవనోపాదులపై శిక్షణా కార్యక్రమం



**త్రిపురాంతకం, ఫిబ్రవరి 14,ప్రభాతావార్త**

మండల కేంద్రమైన త్రిపురాంతకంలోని స్థానిక వెలుగు ఆఫీస్ నందు శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనారి / సిఆర్‌పిలకు, విఓఏలకు ఎస్‌హెచ్‌జి జీవనోపాదులపై 2026-27శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎం ఎడ్వర్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఈ ట్రైనింగ్ ముఖ్య ఉద్దేశం గ్రూపులన్నీ బలోపేతం చేయట నిమిత్తం ప్రతి గ్రామంలో టెన్త్ క్లాసు ఆపైన చదువుకున్న మహిళలు ఈనారిగా ఎంపిక చేయడమని తెలిపారు. మండలం మొత్తము గ్రూపులు 1360 గ్రూపులకు 136 ఈనారి, సిఆర్పిలను ఎంపిక చేశారని, ప్రతి పది గ్రూపులకి ఒక ఈనారి అప్పజెప్పి వాళ్లకి ఎస్‌హెచ్‌జి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వీరికి గౌరవ వేతనం కింద రోజుకి రూ.300 ఇవ్వడం జరుగుతుందనిఆ గ్రామంలోనే మహిళలకి అవగాహనమీదర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి సీసీ ఆంజనేయులు, జ్యోతి, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనారిటీ సెల్ కమిటీ నియామకం

### - నాయకులకు ఘన సన్మానం



**మార్కాపురం, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలో కాంగ్రెస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) ముస్లిం మైనారిటీ సెల్ పట్టణ కమిటీ నియామక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం గిద్దలూరు మాజీ శాసన సభ్యులు మరియు మార్కాపురం నియోజకవర్గ పార్టీ సమన్వయ కర్త అన్నా వెంకట రాంబాబు, పట్టణ అధ్యక్షులు షేక్ సలీం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కమిటీ పదవులను ఈ విధంగా నియమించారు అధ్యక్షులుగా షేక్ మోలాలి, ఉపాధ్యక్షులుగా షేక్ మున్వర్, మొఘల్ మునీర్ అలీబేగ్‌లు, ప్రధాన కార్యదర్శులుగా షేక్ జావీద్ హుస్సేన్, ఖలీల్, షేక్ మీరా సాహెబ్, షేక్ షౌకత్‌లు నియమితులయ్యారు. కార్యదర్శులుగా షేక్ హుస్సేన్, షేక్ మహబూబ్‌బాషా, షేక్ అజీజ్, షేక్ నూర్ అహ్మద్, షేక్ వలి, షేక్ బాషాలు ఎంపికయ్యారు. ఇక ఈసీ సభ్యులుగా కట్టుబడి మహమ్మద్ హుస్సేన్, డి రసూల్, షేక్ హుస్సేన్, షేక్ బాషా, షేక్ మీరావలి, షేక్ అర్షద్ బాషా, షేక్ సుభానిలను నియమించారు. ఈ సందర్భంగా మైనారిటీ సెల్ కమిటీ సభ్యులు అన్నా వెంకట రాంబాబును, షేక్ సలీంను శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి మార్కాపురం పట్టణ పరిశీలకులు బట్టగిరి తిరుపతి రెడ్డి, పట్టణ మునిసిపల్ చైర్మన్ ఛిర్లంచెర్ల బాల మురళీకృష్ణ, మాజీ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్, పార్టీ ప్రధాన కార్యదర్శి షంషీర్ అలీ టిగ్, రాష్ట్ర మైనారిటీ సభ్యుడు గౌస్ మొహిద్దీన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోలమారి శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్ సిరాజ్, జిల్లా మైనారిటీ సభ్యులు షేక్ రహంతుల్లా, జిల్లా చేతి వృత్తుల విభాగం సభ్యులు షేక్ కరీముల్లా తదితరులు హాజరయ్యారు. కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, మైనారిటీల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

### - టీడీపీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

మండల ప్రజలకు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పరమశివుడి అనుగ్రహంతో ప్రజలందరికి ఆరోగ్యం, ఆయుష్షు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. మహాశివరాత్రికి భక్తి, నియమ నిష్ఠలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. శివనామ స్మరణతో ప్రతి కుటుంబంలో శాంతి, సుభిక్షం నెలకొనాలని కోరుతూ, మండల ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని అభిలాషించారు.

## భక్తుల కోసం రోడ్డుకు ఇరువైపులా మరమ్మత్తులు

### - టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

కనిగిరిఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సూచనల మేరకుమహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని వీరరాంపురం శివాలయానికి వచ్చే భక్తులకు రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా గుడిపాటి పల్లి ఆర్అండ్‌బి రోడ్డు నుండి శివాలయం వరకు వాహన రాకపోకలకు ఎలాంటిఇబ్బందులు లేకుండా లోతులో ఉన్న గుంతలకు టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి దగ్గరుండి గ్రావెల్ మట్టి తోలించి భక్తులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు చీకటి వెంకట సుబ్బయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుటూరి శ్రీనివాసులు, రాబర్ట్, ఆలలక్ష్మణ్, ఉప్పుటూరి గుంటెయ్య, కనుమలపూడి వెంకట నారాయణ, రవితేజ తదితర నాయకులు పాల్గొన్నారు.

## భావితరాలకు స్ఫూర్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్



**మార్టూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో రిటైర్డ్ లెక్చరర్ తోటకూరి వెంకట నారాయణచే నేతాజీ సుభాష్ చంద్రబోస్ గురించి అవగాహన కార్యక్రమం శ్రీ హర్షిణి విద్యాసంస్థలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న సుమారు 300 మందికి పైగా బాల బాలికలకు వివరించడం జరిగింది. శ్రీ హర్షిణి స్కూల్ ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి నేతలు గురించి మన పిల్లలకు తెలియజేయడం చాలా మంచి కార్యక్రమంగా భావిస్తూ భావితరాలకు వారి స్ఫూర్తిని గుర్తు చేసుకోవడం అప్పట్లో మనకు స్వాతంత్ర్యం రావడానికి వారు పడిన కష్టాలు ఇతర విషయాలు తెలుసుకోవడం చాలా మంచిది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, చిలకలూరిపేట రోటరీ అధ్యక్షులు ఉప్పుటూరి ప్రసాద్, మార్టూరు రోటరీ మాజీ అధ్యక్షులు జాష్టి సాంబశివరావు, రొటేరియన్ కొర్రపాటి సుబ్రహ్మణ్యం, క్లాస్ టీచర్స్ పాల్గొన్నారు.

## మారిటైర్మెంట్ బకాయిలు ఎక్కడా

### - ఆందోళన వ్యక్తం చేసిన రిటైర్డ్ ఉద్యోగులు




**కొనకనమిట్ల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

పొదిలి పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం నందు శనివారం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కే.యలమందరెడ్డి అధ్యక్షతన విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొదిలి తాలూకా విశ్రాంత ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి షేక్ మదార్ వలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ కమీషన్ వెంటనే నియమించాలని, 30 శాతం ఐఆర్ ప్రకటించాలని అడిషనల్ క్వాంటం 10 శాతం చేయాలని పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు విడుదల చేయాలని ప్రభుత్వానినన డిమాండ్ చేశారు. విశ్రాంత ఉద్యోగుల మీడియా కన్వీనర్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ రిటైర్డ్ అయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా రావాల్సిన ప్రావిడెంట్ ఫండ్ గ్రాడ్యూటీ సెలవు బకాయిలు ఒక్క రూపాయి కూడా రాకపోవడం చాలా బాధాకరమన్నారు. 30 నుండి 40 సంవత్సరాలు భవిష్యత్ అవసరాల కోసం పిల్లల పెళ్లిళ్ల కోసం ఇంటి నిర్మాణం కోసం మేము దాచుకున్న ప్రావిడెంట్ డబ్బు సంవత్సరాల తరబడి ప్రభుత్వం నుండి అందుకోలేకపోవడం చాలా దారుణమన్నారు. వాటి గురించి సమాచారం అందించే నాధుడే లేడని ఎంతో మంది అనారోగ్యంతో బాధపడుతూ హెల్త్ కార్డులు పని చేయక కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స పొందలేక చాలా మంది మధ్యలోనే చనిపోతున్నారు. చనిపోక ముందే మా ప్రావిడెంట్ ఫండ్ డబ్బు గ్రాడ్యుటీ సెలవు బకాయిలు చెల్లించాలని కన్వీనర్ దాసరి గురుస్వామి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వీరారెడినడ, కోశాధికారి చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు, కార్యదర్శి మోహన్‌రావు, రామకృష్ణ సుబ్బారెడ్డి, మహిళా కార్యదర్శి దానమ్మ, సుదర్శన్‌రెడ్డి పలువురు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు వివరాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు



**దర్శి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

దర్శి మండలంలోని దేవవరం, దర్శి రెవెన్యూ గ్రామంలో రబీ సీజన్ 2025-26 ఈ పంటలో వీఏఏలు నమోదు చేసిన రికార్డులను జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తనిఖీ చేశారు. ఏపీఎఫ్ఆర్ పెండింగ్ ఉన్న రికార్డులను పరిశీలించి, తప్పనిసరిగా ప్రతి రైతు గుర్తింపు సంఖ్యను కలిగి ఉండాలని, దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. వీరితో పాటు దర్శి మండల వ్యవసాయాధికారి, గ్రామ వీఏఏ అమరుద్దిన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన ఆర్అండ్‌బి చంద్రపాలెం ఎన్నెస్పీ కెనాల్ వంతెన

### - ఒంగోలు కర్నూలు రహదారిలోని సంతనూతలపాడు పెద్ద గచ్చులు వంతెనలో భారీ రంధ్రంతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

### - అధ్వాన్న స్థితిలో సంతనూతలపాడు - మద్దులూరు, కొండపి రహదారి







**సంతనూతలపాడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

సంతనూతలపాడు సమీపంలోని చంద్రపాలెం ఎన్నెస్పీ కెనాల్ ఆర్అండ్‌బి వంతెన భాగా దెబ్బతిని మరింత ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా ఈ ఇరుకైన వంతెన వద్ద ఆర్అండ్‌బి రహదారి భాగా దెబ్బతింది. వంతెన మీదగా ఒక్క వాహనం మాత్రమే వెళ్లేందుకు అవకాశం కలదు. బస్సు, లారీ ఏదైనా వాహనం వంతెన మీదకు వెళ్తే ద్విచక్ర వాహనం కూడా వెళ్లేందుకు వీలు కుదరదు. ఒక పక్క ఎన్నెస్పీ కెనాల్, మరొక పక్క రహదారి భాగా దెబ్బతిని ప్రమాదంగామారింది. ఈ వంతెనఎప్పుడు కూలుతుందో చెప్పరాని పరిస్థితి ఏర్పడింది. రాత్రి వేళలో ప్రయాణం మరింత ప్రమాదం. అంతే కాకుండా సంతనూతలపాడు నుండి చంద్రపాలెం, గంగవరం, చిలకపాడు, తక్కెళ్ళపాడు, మద్దులూరు గ్రామాలకు వెళ్లే ఆర్అండ్‌బి రహదారి పలు ప్రాంతాల్లో భాగా దెబ్బతిని వాహనదారులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా సంతనూతలపాడు సమీపంలోని ఒంగోలు - కర్నూలు రహదారిలోని పెద్ద గచ్చులు వద్ద వంతెన గత చాలా నెలలు నుడి పెద్దబిజ్జం ఏరనపడి ఒక పక్క మాత్రమే వామనాలు పయనిస్తున్నాయి. ఈ వంతెన కూడా ప్రమాదకరంగా మారింది. ఇకనైనా ఆర్అండ్‌బి అధికారులు స్పందించి సంతనూతలపాడులోని పెద్ద గచ్చులు వంతెన, చంద్రపాలెం ఎన్నెస్పీకెనాల్ వంతెనల నిర్మాణాలు, దెబ్బతిన్న రహదారులకు మరమ్మత్తులు నిర్వహించి ప్రమాదాల నుండి వాహనదారులకు విముక్తి కలిగించాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

## హరిబాబు మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం



**మార్టూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

ఇంకొల్లు జిల్లా పరిషత్ పాఠశాల మాజీ చైర్మన్ తూమాటి హరిబాబు మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణవార్త తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. హరిబాబు విద్యా రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఏలూరి కొనియాడారు. జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని తెలిపారు. పేద విద్యార్థుల చదువుకు సహకరించడం, పాఠశాల సౌకర్యాల మెరుగుదలకు కృషి చేయడం ద్వారా మంచి పేరు సంపాదించుకున్నారని గుర్తు చేశారు. హరిబాబు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొని ప్రజల మనస్సుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఆయన మృతి ఆ ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఏలూరి సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి భగవంతుడు ధైర్యం, మనోబలం ప్రసాదించాలని ప్రార్థించారు.

## దర్శి నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

### - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

దర్శి నియోజకవర్గ ప్రజలకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మహాదేవుని ఆశీర్వాదం అందరికి లభించాలని, ఈ పర్వదినం ప్రజలకు సుఖ సంతోషాలను ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరారు. ఎంతో భక్తిశ్రద్ధలతో శివరాత్రి ఉపవాస పూజలను నిర్వహిస్తున్న భక్తులందరికి ఆ మహాదేవుని ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆకాంక్షించారు.

## మెడికల్, ఫార్మా మాఫియాని అరికట్టాలి

### - సీపీఐ దర్శి నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఆర్.కరుణానిధి




**దర్శి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న మెడికల్, ఫార్మా కంపెనీల మాఫియా ధోరణి అడ్డుకోవాలని సీపీఐ నియోజకవరనగ సహాయ కార్యదర్శి ఆర్.కరుణానిధి కోరారు. శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మెడికల్ మాఫియా, ఫార్మా కంపెనీల దోపిడీని ఆపాలని కోరుతూ దర్శిలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కరుణానిధి మాట్లాడుతూ వైద్యం అనేది సేవాభావంతో చేయాల్సిన వృత్తి కానీ ప్రస్తుతం వైద్యం వ్యాపారంగా మారిందని విమర్శించారు. మెడికల్ షాపులు నాసిరకం మందులను ఇస్తూ అనవసరపు మందులను అదనంగా జోడిస్తూ ప్రజల దగ్గర నుంచి డబ్బు దోచుకుంటున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చిన్నపాటి జ్వరానికి కూడా పెద్ద ఎత్తున టెస్టుల పేరుతో, స్కానింగ్‌ల పేరుతో ప్రజల వద్ద నుండి నిలువుదోపిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ దర్శి పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, సీపీఐ సీనియర్ నాయకులు కల్లూరి పెద్ద ఆంజనేయులు, తన్నీరు వెంకటేశ్వర్లు, సీహెచ్ అరుణ, అంజమ్మ, రాముడు, కే.ఆదినారాయణ, ఇశ్రాయేలు, తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి పట్టణంలో డ్రైనేజీ కాలువల పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధియే ముఖ్య ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి పట్టణంలోని చింతలపాలెం 5 వ వార్డులో బీపీస్, ఎల్ఆర్ఎస్ స్కీమ్ ద్వారా 12 లక్షల 50 వేలు నిధులతో డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను శనివారం మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ కాలువలు మౌలిక వసతులు కల్పించి మున్సిపాలిటీని అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. డ్రైనేజీ కాలువలు నిర్మాణ పనులను పొందిన కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలను పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేవరాజు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి నియోజకవర్గ ప్రజలందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు - దద్దాల



**కనిగిరి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ ప్రజలకు శనివారం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. శివుని దివ్య శక్తి ప్రజలపై ఉండాలని, పార్వతీ పరమేశ్వరుల దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదే విధంగా ప్రజలంతా పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకోవాలన్నారు.

## ఆదర్శజీవితం దామోదర సంజీవయ్య

### - ఘనంగా నివాళులర్పించిన దళిత ప్రజా సంఘాల నాయకులు

**దర్శి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో రాష్ట్ర దళిత సేన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర దళిత సేన, దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాచపూడి మోషే అధ్యక్షతన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దళిత మాజీ ముఖ్యమంత్రి కీ.శే స్వర్గీయ దామోదర సంజీవయ్య 105వ జయంతి సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు మానవతా స్వచ్ఛంద సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి కపురం శ్రీనివాసరెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు జీవి రత్నం, సీపీఐ పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరావులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రాష్ట్ర దళిత సేన అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్‌కుమార్, గర్నెపూడి యాకోబు, మునపాటికోటేశ్వరరావు, రాచపూడి సాంసన్ తదితరులు పాల్గొన్నారు.



8_8.qxd 2/15/2026 12:07 AM Page 1



# శ్రీశైలంలో పెద్ద ఎత్తున అన్నదానం





**అద్దంకి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**
అద్దంకి, హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన చేబ్రోలు మిత్ర బృందం ఆధ్వర్యంలో శ్రీశైలంలో శనివారం నంది సెంటర్‌లో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పులిహోర, పెరుగు అన్నం, సాంబారుతో కూడిన భోజనాన్ని భక్తులకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా భక్తులకు మజ్జిగను కూడ పంపిణీ చేశారు.

## నరసరావుపేట ఎంపిని కలిసిన రైల్వే సాధన సమితి నేతలు






**అద్దంకి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**
అద్దంకికి రైల్వే లైన్, రైల్వేస్టేషన్ కొరకు సాధన సమితి వివిధ స్థాయిలలో పోరాటం చేస్తుంది. అందులో భాగంగా నరసరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయలు ఒంగోలు ఎంపితో కలిసి కేంద్ర రైల్వేమంత్రికి అద్దంకికి రైల్వే స్టేషన్, రైల్వే లైన్ విషయమై వినతి పత్రం అందజేశారు. ఈ నేపద్యంలో ఈ రైల్వే సాధన సమితి నేతలు నరసరావుపేట ఎంపిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపిని కలిసిన వారిలో పిట్టల మధుసూధనరావు, దొప్పలపూడి దుర్గా ప్రసాద్, అనంతలక్ష్మి, మానికొండ రవిశంకర్, తదితరులు వున్నారు.

## రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో సింగరకొండకు పాదయాత్ర




**అద్దంకి, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**
అద్దంకికి రైల్వే లైన్ కావాలని, అద్దంకి రైల్వే సాధన సమితి శనివారం ఉదయం అద్దంకి వేయిస్తంభాల గుడి వద్ద నుండి శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి వారి గుడి వరకు పాదయాత్ర చేశారు. ఈకార్యక్రమాన్ని డాక్టర్ ఫనేంద్రబాబు జండా ఊపి ప్రారంభించారు. అనంతరం రైల్వే లైన్ ను ఆకాంక్షిస్తూ, హనుమాన్ చాలీసా పఠనం చేసి, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, అద్దంకికి రైలు మార్గము వలన శింగరకొండ ప్రయాణం సౌకర్యవంతమై భక్తులు ఎక్కువగా వస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో గద్దం అనంతలక్ష్మి, ఆలయ చైర్మన్ చుండూరు మురళి , గంగాధర్ , దొప్పలపూడి దుర్గా ప్రసాద్ , నగసూరి శివప్రసాద్ , పిట్టల మధుసూదనరావు, పార్వతీ ,సుబ్బమ్మ తదితరులు పాల్గొని రైల్వే లైన్ కావాలనే తమ ఆకాంక్షను తెలియజేశారు.

## లక్ష్మయ్యకు నివాళి కుటుంబ సభ్యులకు పరామర్శ

**అద్దంకి , ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



అద్దంకి మండలం ఉప్పలపాడు గ్రామంలో శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి పర్యటించారు. గ్రామానికి చెందిన గానుగపంట లక్ష్మయ్య దశదిన కార్యక్రమం కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ముందుగా లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించారు. పార్టీ, వ్యక్తిగత పరంగా ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్ కుమార్ వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రథోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన విద్యుత్ అధికారులు




**అద్దంకి , ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలోని పాత శివాలయం వద్ద రథోత్సవ ఏర్పాట్లును విద్యుత్ శాఖ అధికారులు పరిశీలంచారు. శివరాత్రి మరుసటి రోజు జరిగే స్వామి వారి రథోత్సవం సందర్భంగా విద్యుత్ లైన్‌ల వలన ఎటువంటి ఆటంకం లేకుండ, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండ, రెండు వైపులా విద్యుత్ లైన్ ఏర్పాటుచేసి రథోత్సవానికి ఆటంకం లేకుండా చేయమని విద్యుత్ శాఖ గొట్టిపాటి రవికుమార్ అదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు అద్దంకి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నల్లూరి మస్తాన్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం దామోదర్ పర్యవేక్షణలో శివాలయం రోడ్డు కు రెండు వైపులా లైన్ లను ఏర్పాటు చేయటం జరిగింది. పూర్తి అయినా పనులను క్షేత్రస్థాయిలో శనివారం నల్లూరి మస్తాన్ రావు పరిశీలించి మహాశివరాత్రి పర్వదినం సందర్భముగా అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాధవరావు,నరసింహస్వామి దేవస్థాన చైర్మన్ గుంజి శ్రీనివాసరావు,కాసాపుల్లయ్య,బిల్లా. రామాంజనేయులు,అద్దంకి పట్టణ విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ జొన్నాదుల వెంకటరావు సిబ్బంది పాల్గొన్నారు.

## అద్దంకిలో విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో

### ఉచిత కంటి వైద్య శిబిరం




**అద్దంకి , ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఉపాధ్యాయుల సంఘం అద్దంకి యూనిట్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు అడుసుమల్లి అనంత కోటేశ్వరరావు శిబిరాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,విశ్రాంత ఉద్యోగులు సమాజానికి చేసిన సేవలు అపారమైనవి. వారి ఆరోగ్యం కాపాడటం మన అందరి బాధ్యత. కంటి ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం ప్రాణాంతకమవుతుందని గుర్తించి, ఇలాంటి శిబిరాలను తరచుగా నిర్వహిస్తాం" అని తెలిపారు. ప్రకాశం జిల్లా విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు యస్. విశ్వరూపాచారి మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘం కట్టుబడి ఉంది. ఆరోగ్య శిబిరాలు సభ్యులకు ఎంతో మేలు చేస్తాయి" అన్నారు. బాపట్ల జిల్లా బాధ్యులు కరికమలేశ్వరరావు మాట్లాడుతూ, "సేవా కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాల్సిన అవసరం ఉంది" అని సూచించారు. పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ,వైద్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలి. సంఘం ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు ఆదర్శప్రాయమైనవి" అని అభిప్రాయపడ్డారు.డా. షేక్ ఫాతిమా, క్యాంప్ కోఆర్డినేటర్ టి.పి. వీరయ్య ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది యమ్. వంశీ, నాగార్జున తదితరులు పాల్గొని రోగులను పరీక్షించారు. మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి వైద్యశాల వైద్య బృందం సేవలందించింది. శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో నర్రా గోపాలరావు, వారణాసి రఘురామశర్మ, నిమ్మరాజు వెంకటేశ్వరులు, పెంద్యాల అంకయ్య, మలాది శ్రీనివాసరావు, జి.సుబ్రహ్మణ్యం, డా. యు. దేవపాలన, ఆదిపూడి మోహనరావు, బత్తుల అంజయ్య, కె. పాపారావు, మారంకోటేశ్వరరావు, జాగర్లమూడి శ్రీనివాసరావు, సామంతపూడి హనుమంతరావు, ఎ.సి.హెచ్. యోగయ్య,నాగుబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.సభలో సభ్యుల ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించి, ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.

# శివయ్య పూజకు వేళాయె...అద్భుతం.. అమోఘం...

- విద్యుత్ కాంతులతో దగ దగలాడుతున్న శివాలయాలు
- పల్లెల్లో ప్రభల కాంతులు - స్వామి ప్రభలతో భక్తి చాటుతూ శైవ క్షేత్రాలకు ప్రయాణం
- జన్మకో శివరాత్రి. అంటూ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి - మహాశివరాత్రికి భారీగా తరలిన భక్తులు





**ఒంగోలు కల్చరల్,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**
మహాశివరాత్రి పండగ సందర్భంగా ప్రకాశం జిల్లా వ్యాప్తంగా శైవ క్షేత్రాలు ముస్తాబైనాయి.. ఒంగోలు కేశవ స్వామి పేటలోని కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం, కొత్తపట్నం బస్టాండు తూర్పుపాలెం శివాలయం, సంతపేట మరియు లాయర్‌పేట సాయిబాబా మందిరాలలో ఉపాలయంగా ఉన్న శివాలయాలు రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగులలో దేదీప్యమానంగా సర్వాంగ సుందరంగా మెరిసిపోతున్నాయి. ఒంగోలులో శివరాత్రి ఉత్సవాలు కనుల పండగ నిర్వహిస్తున్నారు.ఒంగోలు పురాతన శివాలయాలు కొండమీద శివాలయం, తూర్పు పాలెం శివాలయం లోపల గర్భగుడి మరియు దేవస్థానం వెలుపల ప్రాకారాలు,దేవస్థానం పైన గాలి గోపురాలు ప్రధాన గుడి, అంతరాయాల దగ్గర అన్నిచోట్ల ఆకర్షణీయమైన ఎల్ఈడి విద్యుత్ దీపాలతో శోభాయమానంగా దేవస్థానం అధికారులు పాలకవర్గం ముస్తాబు చేశారు. శివాలయాలు చుట్టూ విద్యుత్ కాంతుల ఏర్పాటు చేశారు. ప్రధాన ద్వారం వద్ద స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో వచ్చే భక్తుల ఎటువంటి ఇబ్బంది జరగకుండా ప్రత్యేకమైన క్యూలైన్లు ఏర్పాటు చేశారు.భక్తులు శివరాత్రి పండగకి ప్రభల బండ్లను సిద్ధం చేశారు. శివరాత్రి పండగ పురస్కరించుకొని ఆదిదంపతులు కళ్యాణ నిర్వహించడానికిఆలయఅర్చకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఒంగోలులో చరిత్ర కలిగిన పురాతన శివాలయాలు ఒంగోలులో పెద్ద శివాలయాలుగా పిలవబడే ప్రసిద్ధ శివాలయాలు ప్రధానంగా రెండున్నాయి.అత్యంత పురాతనమైన మరియు మహిమాన్వితమైన కొత్తపట్నం బస్టాండ్ తూర్పు పాలెం శివాలయం,కేశవస్వామి పేటలోని ,కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం, ప్రసిద్ధి చెందినాయి. తూర్పుపాలెంశివాలయంలో శివలింగం గోధుమ రంగులో ఉండడం, స్వామి ఈశాన్య ముఖంగా భక్తులకు దర్శనం ఇవ్వడం ఇక్కడ ప్రధాన విశేషం.ఈశాన్యం ముఖంగా ఉన్న శివలింగాన్ని దర్శనం చేసుకొని కోరుకున్న కోరికలన్నీ సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం... ప్రతిరోజు ప్రాతఃకాలమున స్థానిక వ్యాపారస్తులు ఈశాన్య ముఖంగా ఉన్న శివలింగాన్ని దర్శించుకుని వారి వ్యాపార కార్యక్రమాలను ప్రారంభిస్తారు.ఈ శివాలయానికి చారిత్రాత్మక మైనటు వంటి ప్రత్యేక విశేషాలున్నాయి. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఈ శివాలయంలో శివలింగం గోధుమ రంగులో ప్రత్యేకంగా ఆకర్షణీయంగా ఉంటుంది. ఆలయ చరిత్రపై అర్చకులు మాట్లాడుతూ సుమారు 300ఏళ్ల కితం నిర్మించిన ఈ ఆలయం భక్తులకు కొంగుబంగారంగా పేరుగాంచింది అని తెలిపారు. తూర్పు ఈశాన్య ముఖంగా ఉన్న స్వామిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయి అని భక్తుల నమ్మకం.400 సంవత్సరాల చరిత్ర కలిగిన కేశవస్వామి పేటలోని కాశీ విశ్వనాధుని ఆలయం కేశవస్వామి పేటలోనికాశీ విశ్వనాధుని శివాలయం అత్యంత మహిమాన్వితమైన శైవ క్షేత్రంగా భావించే ఆలయం..శివ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని మానసిక ప్రశాంతతను భక్తులకు అందిస్తుంది. ఇక్కడ నిత్య బిల్వార్చనలు అభిషేకాలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి. ఈ శివాలయం 15వ శతాబ్దంలో రాజ కుటుంబీకుల చేత నిర్మించబడింది. ఇక్కడ శివలింగం నల్లటి రంగులో ఉంటుంది. ఇక్కడ ప్రతిష్టించిన నవగ్రహ మండపంలో నవగ్రహాలకు పూజ చేసే గ్రహ దోషాలు ఉండవని ఆలయ అర్చకులు తెలిపారు. ఆలయానికి ఎడమవైపున గణపతి అన్నపూర్ణాదేవి కుడి వైపున నందికేశ్వర స్వామి కొలువు తీరి భక్తులకి దర్శనమిస్తారు. మరొక విశేషం శివ కేశవులు ఇద్దరూ ఒకే ప్రాంగణంలో కొలువై ఉండడం విశేషం 1116 శివలింగాలు ఉన్న ఏకైక శివాలయం... ఒకే ప్రాంగణంలో 1116శివలింగ ఉండటం ఇక్కడ ప్రత్యేకత.ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం జమ్ములపాలెం గ్రామంలో అతి పురాతనమైన శైవక్షేత్రం ఇది ఈ శివాలయానికి విభిన్నమైన నిర్మాణశైలి చరిత్ర కలిగి ఉంది. ఈ శివాలయాన్ని దర్శించే భక్తులు శివ పంచాక్షరి మంత్రంతో 1116 శివలింగాలను దర్శనం చేసుకుంటే శివ సాహిత్యం పొందుతారని భక్తుల విశ్వాసం. ఈ శివాలయానికి మరొక ప్రత్యేకత కలిగి ఉంది . ఇక్కడ శివలింగం పంచముఖ శివలింగంగా ప్రతిష్టించబడింది. ఈ ఆలయాన్ని దర్శించుకునే భక్తులు రాష్ట్రం నలుమూల నుండి వచ్చి స్వామివారిఅభిషేకంలోపాల్గొనివారి కోరికలు నెరవేర్చుకుంటున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు జిరాక్స్ మిషన్ బహుకరణ

**కొనకనమిట్ల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**
పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1976-78 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదివిన పూర్వ విద్యార్థులు శనివారం కళాశాలకు రూ.30వేలు విలువ కలిగిన జిరాక్స్ మెషిన్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే.వాసుదేవ్ పూర్వ విద్యార్థులు ఎంజీ మారుతి రాంప్రసాద్, మేడా చిన్న సుబ్బారావు, కాటూరిశ్రీనివాసులు, పి.శ్రీధర్, ఎం.వెంకటేశ్వర రావు,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరంకళాశాల ప్రిన్సిపాల్ వాసుదేవ్ మాట్లాడుతూ మీలాంటి పూర్వ విద్యార్థుల ప్రోత్సాహంతో కళాశాలను మరింత అభివృద్ధి పథంలోకి నడిపిస్తామని ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులకు కళాశాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.



## విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- రూ. 2.79 కోట్లతో అంబడిపూడి, గుంటుపల్లి గ్రామాల్లో ఆధునీకరణ పనులు
- మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి
- నాడు హామీ.. నేడు అమలు.. గ్రామాల్లో వెలుగుల జిలుగులు
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు, రైతులు






**బల్లికురవ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**
మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు బల్లికురవ మండలం అంబడిపూడి, గుంటుపల్లి గ్రామాల్లో రూ. 2.79 కోట్ల వ్యయంతో చేపట్టిన విద్యుత్ ఆధునీకరణ పనులు పూర్తయ్యాయి. గత అక్టోబర్‌లో మంత్రి పర్యటన సందర్భంగా గ్రామస్తులు విన్నవించిన సమస్యలపై స్పందించిన ఆయన, తక్షణమే పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీనిలో భాగంగా రెండు గ్రామాల్లో కలిపి 860 నూతన స్తంభాలు, 8 ట్రాన్స్‌ఫార్మర్లు, 3 విసిబిలు కొత్త విద్యుత్ లైన్లను ఏర్పాటు చేశారు. అలాగే వ్యవసాయ అవసరాల కోసం గుంటుపల్లి ఫీడర్‌ను రెండు భాగాలుగా విభజించారు. శనివారం విద్యుత్ శాఖ ఈఈ నల్లూరి, క్లస్టర్ ఇంచార్జి మలినీడి గోవిందరావు, మందలపు సుధాకర్, ఈఈ మస్తాన్‌రావు ఈ పనులను ప్రారంభించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించిన మంత్రికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**అద్దంకి , ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



గండ్లకమ్మ నది వంతెనపై నడుస్తున్న మోదపల్లికి చెందిన భీమని వెంకటరావును గుర్తుతెలియని వాహనం ఢీకొనగా తీవ్ర గాయాలు అయ్యాయి.సమాచారం అందుకున్న 108సిబ్బంది క్షతగాత్రుని అద్దంకి వైద్యశాలకు తరలించారు. చికిత్స అందిస్తుండగా క్షతగాత్రుడు మృతిచెందినట్లు సమాచారం.

## మణికేశ్వరంలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు

- సిబ్బందికి కీలక సూచనలు చేసిన సీఐ సుబ్బరాజు

**అద్దంకి ,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దక్షిణ కాశీగా పేరుగాంచిన పార్వతి మల్లేశ్వర స్వామి దేవాలయంలో సీఐ సుబ్బరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశారు.ముందస్తు కార్యక్రమాలలో భాగంగా శనివారం దేవాలయ ప్రాంగణంలో సిబ్బంది కి సుబ్బరాజు ప్రత్యేకసూచనలు చేశారు. మణికేశ్వరం క్షేత్రానికి భక్తులు తరలివచ్చాయి అన్నీ మార్గాలలోను ప్రత్యేక భద్రత ఏర్పాట్లు ఉంటాయి. ప్రతి ఏటా జరిగే మహాశివరాత్రి వేడుకలకు వేలాదిగా భక్తులు తరలివస్తుంటారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్యూ లైన్‌ల నిర్వహణ, వాహనాల పార్కింగ్ సౌకర్యం, భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగిన తొక్కిసలాటలకు తావు లేకుండా తీసుకోవాల్సిన కీలక సూచనలను ఆయన సిబ్బందికి వివరించారు. దేవాలయ ప్రాంగణంలో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా కూడా ఏర్పాటు చేయనున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు సి ఐ సుబ్బరాజు వివరించారు.

## సింగరకొండ తిరుణాల ఏర్పాట్లపై పాలకమండలి ప్రత్యేక సమావేశం

**అద్దంకి ఫిబ్రవరి 14 ,ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లాలో భక్తుల పాలిట కొంగు బంగారమై బాసిల్లుతున్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన సింగరకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి, ప్రసన్నాంజనేయ స్వామి వారి 71వ వార్షిక తిరుణాల మహోత్సవ వేడుకలు ఈ నెల 29 నుండి ఆరంభం కానున్నాయి. వేలాదిగా తిరుణాల మహోత్సవానికి తరలివచ్చే భక్తజన సందోహానికి ఏ విధమైన ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై శనివారం ఆలయ చైర్మన్ చుండూరి మురళి సుధాకర్ రావు అధ్యక్షతన, ఈవో తిమ్మనాయుడు పర్యవేక్షణలో ప్రత్యేక సమావేశం కొనసాగింది.శ్రీ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రాధిపతిగా,శ్రీ ప్రసన్నాంజనేయస్వామి క్షేత్రపాలకుడిగా ఈ క్షేత్రంలో పూజలందుకుంటున్నారు. ప్రతి ఏటా ఫాల్గుణ మాసంలో అంగరంగ వైభవంగా తిరుణాల మహోత్సవం నిర్వహిస్తుంటారు. నియోజకవర్గ కేంద్రమైన అద్దంకి పట్టణానికి 6 కిలోమీటర్ల దూరంలో భవనాసి చెరువు ఒడ్డున ఈ క్షేత్రం అలరాడుతుంది. రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తిరుణాల మహోత్సవాన్ని పురస్కరించుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. తిరునాళ్ల మహోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా భావించే మంత్రి గొట్టిపాటి ఎప్పటికప్పుడు తనదైన శైలిలో తిరునాళ్ల ఏర్పాట్లపై ప్రత్యేక సూచనలు చేస్తున్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ, మంచినీటి సరఫరా, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచటం, వాహనాల పార్కింగ్, విద్యుత్ ప్రభల ఏర్పాటు స్థలాల పరిశీలన, తదితర అంశాల గురించి ఈ సమావేశంలో ప్రముఖంగా నిర్ణయాలు తీసుకున్నారు. 28న గజ వాహన సేవ, ఒకటిన 108 మంది వేద పాఠశాల విద్యార్థులచే వేద పటణం, రెండున తిరుణాల మహోత్సవం, రథోత్సవంకొనసాగునున్నాయి. మూడో తేదీన గ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేయనున్నారు.

## మహాశివరాత్రి వేడుకలకు ఆలయాలు ముస్తాబు

**బల్లికురవ , ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**



మహాశివరాత్రి పర్వదినం వేడుకలకు మండలంలోని మహాదేవుని ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబు అవుతున్నాయి. అత్యంత చరిత్ర ప్రసిద్ధి చెందిన కొడదెలలోని బ్రహ్మగుండం, బల్లికురవలోనిబోడిలింగేశ్వరస్వామి, చెన్నుపల్లి లోని పరశువేదిశ్వర స్వామి,అంబడిపూడి లోని పార్వతి మల్లేశ్వర స్వామి, కొండాయపాలెంలోని నీలకంటేశ్వర స్వామి, దేవాలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి.విద్యుత్ దీపాలతో దేవాలయాలను ప్రత్యేకంగా అలంకరించారు.మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా దేవాలయాల అభివృద్ధి కమిటీల పర్యవేక్షణలో ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

## బోగస్ మందుల బీభత్సం - కనిగిరిలో సీపీఐ గర్జన

**కనిగిరి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



దేశం, రాష్ట్రంలో విస్తరిస్తున్న బోగస్ మెడికల్ మాఫియాను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఆధ్వర్యంలో కనిగిరిలోఆందోళన కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ నాయకులు షేక్ కాశీంపీరా అధ్యక్షతన జరిగిన ఈ నిరసనలో మండల కార్యదర్శి జీపీ రామారావు మాట్లాడుతూ నాణ్యత లేనిబోగస్ మందులు మార్కెట్లోకి విచ్చలవిడిగా ప్రవేశించడం ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెడికల్ మాఫియాను నియంత్రించడంలో పూర్తిగా విఫలమయ్యాయని, ఇది ప్రజల జీవించే హక్కుపై పరోక్ష దాడి అని ఆయన విమర్శించారు. కార్పొరేట్ ఆసుపత్రుల దందాలప స్వతంత్ర విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని, లానయబ్ సెంటర్లలో పరీక్షల ధరలను నియంత్రించి పాదర్శకత తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అవసరమైన మందులను సరసమైన ధరలకు అందించే విధానాన్ని ప్రభుత్వం అమలుచేయాలని కోరారు. ఏఐటీయుసీ నాయకులు షేక్‌కాశీం పీరా మాట్లాడుతూ ఫార్మా కంపెనీలు వేలకోట్ల రూపాయలు దండుకుంటున్నప్పటికి బోగస్ మెడికల్స్ నియంత్రణలో బాధ్యత నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేసిన మందులను అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిపారు. నర్సింగ్, పారా మెడికల్ కళాశాలలకు ఇవ్వాల్సిన స్టైఫండ్‌ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని, అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుజ్జుల బాలిరెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం నాయకులు జి.తిరుపాలు,మహిళాసమాఖ్య నాయకులు షేక్‌బషీరా, యు.వెలుగొండయ్య, బాలకోటయ్య, కొండయ్య, ప్రమీల, మాలకొండయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభను ప్రత్యక్షంగా వీక్షించిన కంచర్లవారిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు

**కనిగిరి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



కనిగిరి నియోజకవర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కంచర్లవారిపల్లి విద్యార్థులు శనివారం ఆంధ్రప్రదేశ్ శాసనసభలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ పాత్ర, ప్రజా ప్రతినిధుల బాధ్యతలు,సభ నిర్వహణ తీరును సమీపంగా పరిశీలించే అరుదైన అవకాశం లభించడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇదే మొదటి శాసనసభ సందర్శన కావడంతో సభలో చర్చలు, ప్రశ్నోత్తరాలు, బడ్జెట్ ప్రక్రియ వంటి అంశాలపై అవగాహన పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమానికి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు టి.గురవయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు పి.బసవయ్య,పాల్గొన్నారు. అసెంబ్లీ సందర్శన సందర్భంగా ఈ విషయాన్ని తెలుసుకున్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సభ నుంచి బయటకు వచ్చివిద్యార్థులను అభినందించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.విద్యార్థుల్లో ప్రజాస్వామ్యచైతన్యం పెంపొందించేందుకు పాఠశాల తరుపున చేపట్టినఈ చర్య ప్రశంసనీయమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## వెట్టి చాకిరి నిర్మూలనపై కనిగిరిలో కొవ్వొత్తులతో ర్యాలీ

**కనిగిరి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**




కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎంకేఆర్ఎస్టీ యానాదుల కాలనీలో శనివారం ప్రభుత్వ శాఖల సౌజన్యం తో న్యాయ సేవాదికార సంస్థ వెట్టి విమోచన కూటమి గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెట్టి చాకిరి నిర్మూలన అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన చట్టం1976 అమలుకు 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వెట్టి చాకిరి ఒక శ్రమ దోపిడి, నేరమని పునరుద్ఘాటిస్తూ వెట్టి చాకిరిని నిర్మూలిద్దాం, వెట్టి చాకిరి ఒక నేరం, వెట్టి చాకిరి రహిత ఆంధ్రప్రదేశ్ మా లక్ష్యం అనే నినాదాలతో కొవ్వొత్తులు వెలిగిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపాలిటీ చైరనమన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, పారా లీగల్ వాలంటీర్ వెట్టి విమోచన కూటమి కనిగిరి డివిజన్ కన్వీనర్ గుడ్ హెల్ప్ రమేష్ బాబు పాల్గొని ప్రజలకు వెట్టి చాకిరి నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వెట్టి చాకిరి చట్టవిరుద్ధమని, ప్రతి వ్యక్తి గౌరవంతో జీవించే హకునక కలిగి ఉన్నాడని వారు పేర్కొన్నారు. బాండెడ్ లేబర్ సిస్టం(అబొలిషన్) యాక్ట్ 1976 ప్రకారం వెట్టి చాకిరి పూర్తిగా నిషేధించబడిందని ఈ చట్టాన్ని కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ వెట్టి చాకిరి నిర్మూలనకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం వెట్టి చాకిరి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, స్థానిక ప్రజలు,యానాది సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

